Jadcharla.
Sai Baba Talkies
D/27-8-53.
46

# రత్నమాలా



## ★ నిర్మాతలు ★

| | |
|---|---|
| దర్శకత్వము, కూర్పు | ... రామకృష్ణ |
| శబ్దగ్రహణపర్యవేక్షణ | ... దిన్షా కె. తెహరాని |
| ఛాయాగ్రహణపర్యవేక్షణ | ... జితిన్ బెనర్జి |
| శబ్దగ్రాహకుడు | ... యస్. విమలన్ |
| రచిన | ... సముద్రాల |
| సంగీతము | ... సుబ్బరామన్ |
| నాట్య దర్శకుడు | ... వి. రాఘవయ్య |
| అలంకరణ | ... హరిబాబు మంగయ్య |
| కళాదర్శకులు | ... యఫ్. నాగూర్<br>కె. నాగేశ్వరరావు బి. ఎ. |
| చిత్రనిర్వహణ ప్రధాని | ... డ. యల్. నారాయణ |
| స్టూడియో | ... న్యూటోన్, మద్రాసు |

## తారాగణము

భానుమతి, డాక్టర్ జి. వి. సుబ్బారావు, సి. యస్. ఆర్., ఆంజనేయులు, నాగేశ్వరరావు, హేమలత అరణి, సూర్యనారాయణ, సీతారాం రామనాథశాస్త్రి, వెంకుమాంబ, కోటీశ్వరరావు నారాయణ, బేబిసుమిత్ర.

## ★ కథాసంగ్రహము ★

కాంచీపురం అనే పట్నాన్ని సింహకేతుడు పాలిస్తున్నాడు చాల కాలంవరకూ ఆయనకు సంతానంలేదు. ఎన్నో నోములునోచి పార్వతీ వరప్రసాదాన ఆ దంపతులు ఒక కూతుర్ని కన్నారు. ఆమె పేరు రత్నమాల.

పసితనంలోనే తల్లిని పోగొట్టుకున్న రత్నమాల కొడుకువలె అబ్బురంగా పెరిగింది. ఆమెకు నచ్చిన మగడ్ని తెచ్చి పెళ్ళి చెయ్యాలని దేశంలో రాకొమరుల చిత్రపటాలెన్నో తెప్పించాడు. కాని రత్నమాల కెవరూ నచ్చలేదు. ఈ కాలానికే శోణపురాధీశుడు చంద్రచూడ మహారాజుకు ఈశ్వరానుగ్రహాన ఒక కొడుకు జన్మించాడు. కాని గండాలమారి పిల్లాడు. పదహారు రోజులు వెళ్లేలోగా పదహారేండ్ల పడుచును తెచ్చి పెళ్ళి చేస్తేగాని ఆ పిల్లడు గండం గడచి జీవించడు. ఆ భారం పైన వేసుకుని చంద్రచూడుల మంత్రి బుద్ధిసాగరుడు రాజమందిరాలు వెతుక్కుంటూ కాంచీపురానికి వచ్చాడు. తన కొడుకు చిత్రపటాన్ని తమ యువరాజుదని చూపించి రత్నమాలనిచ్చి పెండ్లిచేయమని కోరాడు. ఆ రూపం చూచి ముసలితండ్రి ముగ్ధుడై కూతురు వద్దకు పంపించాడు. ఆ చిరంజీవు డన్ని విధాలా ఆమెకు అనుకూలుడని తోచింది తల వూచింది. ఇంకేం పెద్దలు పెళ్ళి నిశ్చయించారు. పెండ్లికొడుకు తర్లిరాడనీ, కత్తికి బాసికంకట్టి కార్యంజరిపించాలనీ బుద్ధిసాగరుడు ఎలాగో తప్పించుకున్నాడు. అందులో దోసంవుందని మేనల్లుడు ధూమకేతుడు సూచించినా ధూమసింహ కేతుడు త్రోసిపుచ్చి ముహూర్తం నిశ్చయం చేశారు.

పెళ్ళికూతురు పటం చేతపుచ్చుకుని బుద్ధిసాగరుడు శోణపురానికి పెళ్ళి చంద్రచూడ మహారాజుకా సంతోషవార్త వినిపించి పెళ్ళికి తరలివచ్చాడు. వైభవోపేతంగా పెళ్ళిచేసి ధూమకేతువును తోడిచ్చి అత్తవారింటి కంపకాలు చేయించారు రత్నమాలను. కొండంత సంబరంతో వచ్చిన కోడల్ని అత్త మామ, ఆదరించి అంతఃపురంలోనికి తీసుకుని పోయినారు సందులో సమయం

చూచి పక్కనే మౌనంగావున్న ప్రియుడ్ని చూచుకుని మురిసిపోయింది రత్నమాల.

రాత్రికి చెలికత్తెలు రత్నమాలను సర్వాలంకార శోభితనుచేసి పడకటింటిలోకి పంపించారు. ఎంతో సంబరతో ఆమె వచ్చింది. భర్త సన్నిధానానికి. తాను ప్రేమించి నాతడు తన భర్త కాడు. మంత్రి కుమారుడు. జరిగిన తంత్రమంతా పూసగ్రుచ్చినట్టు చెప్ప- ఇది ఈశ్వరా దేశమనీ, ధర్మంకోసమే నాటకం ఆడినామనీ, ఆ ధర్మంకోసమే నీవు మమల్ని – మా రాజవంశాన్ని రక్షించమని, పక్కన.ఊయెలలో పండుకొనియున్న యువరాజును ఆమె.చేతుల్లో పెట్టాడు.

ఆమె జీవిత స్వప్నలన్నీ కరిగిపోయాయి. హృదయం అగ్నిపర్వతమై పోయింది. అపూర్వ సంఘర్షణలో ఆమె తానుమారై పోయింది. అర్ధరాత్రి ఆ పసికునను బుజాన వేసుకుని నిశాలవిశ్వంలో, ఎవరు ఎరగని సీమలో ఆ పురటి పాపను కొడుకువలె పెంచడానికి బయలుదేరింది.

తండ్రి కూతురకోసం దేశాలు వెదికించాడు, ఆమె ఎక్కడుంది? ఆడ్డ పోతున్న పసికునకు గుక్కెడు బాలుకుడా పోయని ఈ మానవులతో విసిగి అడవులపాలై పిల్లని ఎడవు మాన్పలేక మూర్చపోయింది. ఆ నిద్రతోనే తెల్లవారింది. ఎట్టఎదుట ఎట్టపుకుట ఎవరో పెద్ద ముత్తయిదు. ఇంటికిరా అమ్మాయీ అని పిలుచుకొనిపోయి, మగడ్ని విలిచి కూతురు మనుమడూ వచ్చారని చూపించి, పిల్లణ్ణిఆనందించింది. ఆవృద్ధదంపతుల నీడని ఆ చిరంజీవుణ్ణి పెంచుకుంటూ, ముద్దుమురిపాలు చూచుకుంటూ వున్నది రత్నమాల.

చిన్నతనంనుంచీ యెత్తుకుని పెంచిన మమకారం ధూమకేతువుది. ఆమె జాడలు వెదకుతూ గణాచారివల్ల పరులకంట బడకుండా కట్టుకున్న మొగుడితో కానల్లో కాపురం చేస్తున్నదని తెలుసుకుని మామతో విన్నవించాడు. కాని – ఎవరు ఆమాట నమ్మలేదు. అంబపలు కబద్ధంకాదనీ, ఆమె జాడ తెలుసుకోండె మళ్ళీ యింట్లో కాలపెట్టనని పంతంపట్టి చెలికాడు వాచాలుడితో బయలుదేరి పెడతాడు



అదవిలో వృద్ధ దంపతుల అండను చంద్రకాంతుడు పెరిగి ఏడేండ్ల వాడైనాడు. ఉగాది పండుగనాడు అవ్వ వద్దంటున్నా మోరకించి, ఆవుల వెంట అడవికి వెళ్ళిపోగా నరబలికని కొందరు హంతకులాతన్ని అపహరించుకుపోయారు. అతడే వేళకు ఇంటికు రాకపోగా రత్నబాల వెరగుపడి కాంతుణ్ని వెతుక్కుంటూ అదవుల పాలైంది. దైవ వశాన కాంతుడు బలీపీఠంనుంచి తప్పించుకున్నా తల్లినికలునుకోలెదు. తలా ఒకదారైపోయి అల్లాడుతు న్నారు.

ధుమకేతుడు మార్గాన వెదకుతూ ఆఅన్వేషనలో ఎలుగెత్తి కాంతుడ్ని పిలుస్తున్న రత్నమాలను గుర్తుపట్టి ధూమకేతుడు పట్లుకని ఇంటికి రమ్మని బలవంతపెట్టాడు. కాంతుడు లేకుండా రానంది. ఇరువురూ ఘర్షణడుతుంపడగా కొందరు దొంగలు బాటసారులవలె వచ్చిధూమకేతుణ్ని తన్ని తరమి, పిల్లణ్ణి వెదకిపెడతామవి నమ్మించి తన గుహకు తీసుకొని వెళ్లారు.

రత్నమాల తీరా గుహకు చేరినతర్వాతతాను చేసినతప్పు తెలుసుకున్నది. దొంగలనాయకుడు ఆమెమీద కన్ను వేసి బలవంత పెట్టగా పిల్లని పేరు చెప్పి బతిమాలుకుంది. పిల్లడ్ని తెచ్చిచూపించి తేఆమెను నయాతో భయానో ఒప్పించుకోవచ్చును. కాని కాంతుడ్ని వెదకి తెప్పించాడు .కాని ఆమె ఏమాత్రంలొంగలెలేదు. ఆపిల్లణ్ణి యమయాతన పెట్టారు. అయినా ఆమె శీలం వెలపోయడాని కంగీకరించలేదు. పిల్లడి ప్రాణానికే అపాయం తేబోతుండగా ఆమె చూడలేక మూర్చపోయిండి. ఆ సమయానికే సైన్యసమేతంగా ధూమకేతువు వచ్చి రక్షిస్తాడు. ఇల్లు చేరిన తర్వాత మూర్ఛతేరి రత్నమాల అది కాంచిపురమని తెలుసుకున్నది.తన కాంతుడేడని ప్రక్కన వున్న తండ్రిని ప్రశ్నించింది. ఆయనకేం తెలును? కాంతుడెవరన్న ప్రశ్నమీద వాదోస వాదాలు, తన భర్త అన్నమాట తప్ప ఆమె మరేమి చెప్పలేదు. భర్త కాదు, నీ కొడుకేనని ధూమకేతుడు బూకరించాడు.భర్త అయితే అతని కుల గోత్రాలేమిటని తండ్రి నిక్కచ్చి చేశాడు. ఆమె చెపపడానికి నిరాకరించింది. ఆమె నిజం దాచిపెట్టడానికి అజద్ధా లాడుతున దని, ఆమె కాతడు కొడుకే నని, ధూమకేతుడు తనవాదం బలపరుచుకున్నాడు.కుల కళంకిని అని రాజు రత్నమాలకు శిరచ్ఛేదశిక్ష విధించాడు.

ఈ వార్త ఆనోట ఆనోట చెరసాలకు చేరి మంత్రికుమారుడు చెవిని కూడ పడింది. మంత్రి కుమారుడు నిజం చేప్పేస్తాడు. దండన ఆపివేస్తారు రత్నమాలకు వృద్ధ దంపతులు దర్శన మిసారు. వారే పార్వతీ పరమేశ్వరు లై దీవించారు.

## పాటలు ★

1. రత్నమాల—సఖులు :

ఝుమ్ ఝుమ్ ఝుమ్ ఝుమ్,
ఝుము ఝుమ ఝుం ఝుం ఝుం ఝుం
ఝుమ ఝుమ ఝుం ఝుం ఝుం ఝుం
కమ్మని తీయని కమ్మవిలుతు నమ్ముఖమే ఝుం
మాయని సౌదామినీ ఎలమావినిడ మెరసెనే
ఆమనికీ—ఈవనీ ॥ఝుమ్॥
ఆమోదమూలు విరిసెనే ॥ఝుమ్॥
కొమ్మ కొమ్మకో కోయిలా రెమ్మ రెమ్మకో తుమ్మెదా ॥ఝుమ్॥
కోరకాల ముసిముసిలో కోటివేల మన్మథులే— ॥ఝుమ్॥

2. రత్నమాల:—

మదనా...... నవమదనా... స్వాగతమోయీ
చిరుగాకులివే—బాకులివే చిలుకహుమాయి వజీరా
వలపులతో కులుకులతో రాజ్యమేల రావోయీరస
రాజ్యమేల రావోయీ ॥స్వా॥
కన్నెలవాల్గనురచూపూలే కలువపూల హారాలు
మనసిజ మామనసులె నీకూ మంగళహారతులూ
మంగళహారతులు కొనుమా ॥స్వా॥



3. రత్నమాలా :—

ఆనందదాయిని భవానీ నటరాజ
మనోమోహినీ పరమానందదాయినీ
పాలితనతజాలా బాలా బాలచంద్ర సమఫాలా
కర్ణికార సుమమాలా పరిమళ
చూర్ణకుంతలా=కాత్యాయని పరమాన॥
మధుర మధుర దరహాసినీ
మధామధుర మృదుభాషిణి
అవిరళ కరుణా శాలినీ
శివపూజాఫల భాగ్యశాలినీ
పరమానందదాయినీ ॥ఆ॥

4. ముత్తయిదులు ;—

పోయిరా మా అమ్మ
పోయిరా మాతల్లి
పోయిరావమ్మ
మలకన్న యమ్మ
అమ్మలగన్న యమ్మా
కలదులే నీపాల
కామేశ్వరమ్మా,
మామీద మనసుంచి
మల్లాడబోకే
మగడే పరశివుడంచు,
మదినుంచి మనవే ॥పో॥
పోయినీ అత్తింట,
బుద్ధిగలిగుండూ
ఎవ్వరేమన్నాను
ఎదురాడబోకే ॥పో॥

5. నాట్యగీతి; =

వగలాడి నినుజేరురా — ఔరానాసామి
వగలాడ నినుజేరురా
వేనలి జాజీసరములుతురివిూ
ఘనసార కాశ్మీరకలప మలంచి
తిలకము కొనగోట గిలికెనురా.
నీకై వేచెరా — నిన్నే తలంచునర
మీా చెలిమి కిదిమేరా,
సరువ మెరిగి చెలిగైకోరా
వలచెరా పిలచునురా
వలపుగనిరా సదయ.
సరసుడవనెరా అదనిదని.
తీరనిబాళీ మీారగా అర
విరపాన్పుపై — వలపొడగ మనసై.
సరసాంగి మురిపించుకో —

6. రత్నమాల:—

నీవే పిలువతగునే — ఓ చిలుకా రాచిలుకా
నీవే పూరకున్న ముద్దురాల గెలువలేవా
బిడియపు తెర సదలనీక వలపుబలిమి తెలయనీక
నీవే పూరకున్న ముద్దరాల గెలువలేవా
ఏదా తలవున మువిగెనా ఏమో
, మాసయాసె నేలో
పంతమైన యింతసేపా,
తానె సుంత కరగునేమో
నీవే పూరకున్న ముద్దరాల గెలువలేవా
నీవే పిలునతగునే.



7. ధూమకేతు;—

అగవే — మరదలా ! నీ
అగడమిక కొనసాగదులే
మరదలా — అగవే
మారుపడని నీరూపు రేఖా
నీనడతీరూ నీసొరూ
గురుతు పట్టినాలే — నను మెరగిపోవగా నిదరమా ||అగవే||
ఓ...మరదలా
తంతులు నీ గంతులూ
హనమంతుని ముందరశే
మరదలా — పంతమెవరితోనే
వలవంత వేల
జలవంతమేలనే
రావే — మరదలా ,
రవ్వంతమాట వినినాతో ||అగవే||
రావే మరదలా

8. రత్నమాల:—

అయీా...అయీా
చందమామ దాయి
చిలికినవెన్నెల వోయీా
అయీా...అయీా పలుకుల చిలుకల హంసల కులుకుల,
కిలకిల కలకలవోయీా
జిలిబిలి జాబిలివోయీా
లాలలువోసీ జోలపాడినా
మేలుకొనే వేలోయీా
...బజోజోజో...కన్నయ్యా ||అయా||
మేలుకొనేవోయీా

9. చంద్రికాంత:-

కనికరించవమ్మా అంబా
వినాయకునివలె ననుగూడా ॥కని॥
నీగందబా కనికరించవమ్మా
నీదే కాదా అంనపాలన
జనేగా మా తో డునిడ
చల్లగ మము గనవమ్మా ॥కని॥
మా చల్లని చూపులతల్లీ

10. రత్నమాల:-

నిలువ నీడలేని బ్రతుకు నీ కొరకై మోయుదాన
నిలువదురా నామేను నీ నగవులు దూరమైన
కలలనైన కనులకు కానగరారా నిన్నువీడ నేమనగాలేరా ॥కానగ॥
పసిపాపవు మాతకు. కనుపాపవు దేవికి,
ఇకుప్పరికిని కాకిటు
ఏకడలబడలి అడలేవో ॥కానగరారా॥
ఎగసి ఎగసి మేరువులో, ఆశలే అటుగాలే
నీరసమై ఈ బ్రతుకే, ఎడారియై పోయెనురా ॥కానగ॥

11 దొంగలు:-

ఓరంద కాడ – ఓబిలేశా, నన్ను నూసీ నవ్వమోకోయీ
కన్నుగీటే రవ్వసెయ్యకోయ్ (నవ్వ) ॥నను॥
నాకునీకు దూరమాయె, నల్లగొండా లడ్డమాయె,
నల్లగొండల నట్టానడుమ, ఎద్దులగాచే ముద్దులసామీ
నన్ను నూసే నవ్వమోకోయీ॥ ఓ రండగాడ బంగరుమాడా
కన్నుగీటి రవ్వసెయ్యకోయ్, చిన్నారిసామీ–పొన్నారిసామీ
ఒయ్యారిరమొలికే వరలమారిసామీ, నన్ను నూసీ నవ్వమోకోయీ॥



12. చంద్రికాంత:—
దారి తెలియెదాయె అమ్మా, నినుజేరె దారి తెలియదాయె
ననుగనకా నా జాడ తెలియకా, మనసు చెదరి నీవేమైనానో॥దారి॥
తెలిసి తెలిసి ఎదుటనిలిచి, పలుక వేల జగదంబా
నమ్ముకొన్న వారలపై, రాతిగుండె తగదమ్మా
సరగున మా అమ్మదరికి, చేర్చగదమ్మా— ॥దారి॥

13. రత్నమాల:-
ఒహో నా ప్రేమాధారా జీవనతారా, నను దరిచేరి రారా
చం. కాం.:-
రావే వన్నెలకోరివీ వెన్నెలదీవి, దరియవేనీవే దేవీ
రత్నమాల:-
ఆశానందనమే ప్రియాపూచేరా
కోరకతీరా నా వితలార చేకోరా ॥ఓహో॥
చం. కాం.:-
తీయని సీమలలో వెరపేలా,
సిగ్గెల నె చాలును బేలా పలుకే కోయిలా
రత్నమాల:—
ఓ మునులేని వెలలేని రా
అనుభవమేదో కలిగెనురా నేటికి
చం. కాం:-
రా నేటికి గైకొనరా నారాజా
దిగెనే చెలీ ధరాతలీ నాగలోకమే
రత్నమాల:=
అరుగాపఖా నరులకే సురభోగమే
చం. కాం:- } మనలీలా యీలీలా విరాజిల్లా
రత్న:= } నిరతానందడోలా తేలుదమా

రత్నమాల:— ఓహో నా ప్రేమాధారా జీవనధారా...రారా

14. రత్నమాల:—

పసిబాలుం బతిచేసి, పుత్రిసముగా భావించి పాలింపనా
నొచటన్ వ్రాసి తదీయ దాస్యమునకున్ దూరమ్ముగా జేసినన్
వ్యసనంబందను, నిందమోసి మరణింపంజాల నీ యిష్టమే
వెస నీ నాటకమున్ ముగించినను నీ వేనమ్మ కామేశ్వరీ

15. రత్నమాల—చంద్రికాంత:—

చం. కాం:— అయే గౌరీపరమేశుల దరి పెనమాయె
రత్న: మన తరాదే పోయే
రత్న:—అయే నేటికి నాకలా నిజమాయే

చం. కాం:—

నాకనుఖాలు నీకె వేచె గైకోవే

చం. కాం.:—అయే గౌరీపరమేశ్వర దరి నెనమాయె
రత్న.:— చరితము ధన్యంబాయె

---


వివరములకు :—

ది డక్కన్ ఫిలిం లిమిటెడ్,

సుల్తాన్ బజార్, హైదరాబాద్ డక్కన్.


---

శ్రీ ప్రెస్ సుల్తాన్ బాజార్ హైదరాబాద్ డక్కన్